# శ్రీమతి సౌమ్య

## మంత్రవాది మహేశ్వర్

ప్లాట్‌ఫారం అంతా హడావిడిగా వుంది

గోదావరి ఎక్స్‌ప్రెస్ బయలుదేరడానికి ఇంకా పావుగంట టైముంది రిజర్వేషన్ చార్ట్‌లో పేరు-సీటూ చూసుకుని కంపార్ట్‌మెంట్ దగ్గరికి వచ్చి నిలబడ్డాను

నేను లోపలికి వెళ్ళిపోయి కూర్చుంటే కుమార్ వెతుక్కోవలసి వస్తుందని అక్కడే నిలబడ్డాను

బండీ బయలు దేరబోతోందన్న అనౌన్స్ మెంట్ వినగానే నా స్థలం చూసుకుని కూర్చున్నాను సింగిల్ సీటు - లోవర్ బెర్త్ బ్రీఫ్ కేస్ సీటు క్రిందికి తోసేశాను

నా ముందు ఓ పాతికేళ్ళ యువతి

కాళ్ళను సీటు పైకి పెట్టుకుని దానిపైన ముఖం వాల్చుకుని కూర్చుంది ఒక చిన్న పెట్టె ఆమె సీటుక్రింద వుంది

గార్డ్ విజిల్ వేశాడు

బండీ కదిలింది కిటికీ అవతల వున్న వాళ్ళు వాళ్ళవాళ్ళకు చేతులూపుతున్నారు కొందరు ప్లాట్‌ఫారం మీద తమ వారిని వదల్లేక వదల్లేక పోతున్నట్లు ఎంట్రన్స్ దగ్గర గుంపుగా వున్నారు

అనకాపల్లి ఎలమంచిలి అన్నవరం వచ్చే సరికి సమయం ఆరూనలభై అయిదు

ఆమెలో చలనం లేదు

తలైనా ఎత్తకుండా అలా కూర్చుందేమిటబ్బా నా మనసులో ఒకటే ఆలోచన

నా ఆలోచనలు అలా వుండగానే ఆమె తలెత్తింది

కళ్ళెర్రగా వున్నాయి అయినా ముఖం చాలా కళగా వుంది కిటికీ ప్రక్క సీటు కావడంతో గాలికి ముంగురులు ముఖం మీద పడుతున్నాయి

లేత ఆకుపచ్చరంగు చీర అదే రంగు జాకెట్టు

నా వైపు చూసిందో లేదో అంతలోనే కిటికీలోంచి బయటకు తన దృష్టిని మరల్చేసింది

నాలో ఆమెను పలకరించాలన్న ఆతృత ఎక్కువైంది

కానీ ఏమనుకుంటుందో?

ప్రక్కసీట్ల కేసి చూశాను ఎవరో బెంగాలీ వాళ్ళలా వున్నారు పెళ్ళిజనమేమో వాళ్ళ హడావిడిలో వాళ్ళున్నారు అసలు ఎవరినీ పట్టించుకునే స్థితిలో కూడా లేరు వాళ్ళు

బ్రీఫ్ కేసను బయటకు లాగి అందులో వున్న వారపత్రికను బయటకు తీశాను

ఓ పావుగంట పేజీలు త్రిప్పాను

చేతిలో పుస్తకం వుందన్న మాటే గానీ మనసుదాని మీద లేదు ఆమె మీదే వుంది

మాట్లాడాలని వుంది

ఏమనుకుంటుందో - మరోసారి అనిపించింది

పుస్తకం మూసేస్తూ చూస్తారా అనడిగాను

వద్దండీ థ్యాంక్స్ ముక్తసరిగా అంది

కాసేపు మౌనం తరువాత కాళ్ళులేని ఓ కుర్రాడు దేక్కుంటూ వచ్చి కంపార్ట్‌మెంట్ అంతా ఓ గుడ్డతో శుభ్రం చేసి డబ్బులడుగు తున్నాడు లేదనగానే పీడించకుండా వెళ్ళిపోతున్నాడు మా దగ్గరికొచ్చి చేయి చాచాడు నా దగ్గర చిల్లర లేదు

ఆమె పర్స్ తీసి అందులోంచి ఓ పావలా బిళ్ళ ఆ కుర్రాడికి అందించింది

నా పర్స్ తీశాను రూపాయి నోటిచ్చాను వాడికి ఆమె చూస్తుందనుకున్నాను కానీ పట్టించు కున్నట్లు లేదు

పిఠాపురం వచ్చే సరికి ఏడుంపావు

మరి కాసేపు మా మధ్య మౌనం రాజ్యమేలేక హైదరాబాదు వెళ్ళేటప్పటికి ఉదయం ఎంతవుతుంది ఆమే అడిగింది

నన్నే-

ఆరున్నరవుతుంది సికింద్రాబాద్ చేరేసరికి ఆ తరువాత ఎంత టైమ్ అవుతుందో ఆ భగవంతుడు కూడా చెప్పలేడు అన్నాను

హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రక్కప్రక్కనేగా అందామె

అటువైపు ప్రయాణం ఇదే మొదటిసారి కాబోలు అనుకున్నాను

మీ వాళ్ళెవరైనా వున్నారా అక్కడ అడిగాను

ఊఁ- ఇష్టం లేనట్లు -పైగా ఆలస్యంగా వచ్చిందా సమాధానం

మీది విశాఖపట్నమేనా

అవును

అడిగిన దానికి అంత ఖచ్చితంగా చెప్పేసరికి ఆ విధానానికి మరో ప్రశ్న వేసే ధైర్యం చాల లేదు నాకు

ఇంతలో టి టి ఇ వచ్చి టికెట్స్ అడిగాడు

అప్పుడు షీట్లో పేరు చూశాను- సౌమ్య కుమారో శ్రీమతో తెలుసుకుందామనుకునే లోపల టి టి ఇ పేపరు త్రిప్పేశాడు లేచి వెళ్ళి పోయాడు

మీరెక్కడైనా జాబ్ చేస్తున్నారా

చేస్తే బాగానే వుండేదేమో- ఆమె సమాధానం ఆమెలోని అసంతృప్తిని తెలియ జేసింది

ఇప్పుడు చేయచ్చుగా అంతగా చేయాలనుంటే అన్నాను

ఒక పొడినవ్వు నవ్విందామె

ఆ నవ్వులో - నీకేం నువ్వెన్నైనా చెప్పగలవు ఏమైనా చెప్పగలవు అన్న భావం వుంది ఎవరి కోసం చేయను అన్న ప్రశ్నా వుంది

కిటికీలోంచి లోనికి వచ్చే గాలికి ఆమె పైట కాస్త ప్రక్కకు జరిగింది

మెడలోని మంగళసూత్రాలపైన నా దృష్టి పడింది

పెళ్ళయిందన్న మాట మనసులో అనుకున్నాను

భర్తతో దెబ్బలాట గానీ జరిగిందా లేకపోతే వాళ్ళ వాళ్ళెవరికైనా ఒంట్లో బాగులేదా - రకరకాల ఆలోచనలు అంతుపట్టలేదు ఆమె ముభావంగా వుండటంతో నా సరదా చచ్చిపోయింది పోనీలే- ఆమె మనసు బాగులేనప్పుడు మనం ఏం మాట్లాడినా విసిగించడమే అవుతుందనిపించింది

రైలు వేగంగా పరిగెడుతోంది

సామర్లకోట వచ్చేసింది

మేడమ్ మీరు టిఫిన్ చేస్తారా

ప్చ్ వద్దండి

మీరు ట్రైన్‌లో ఏం తీసుకోరా

ఇప్పుడేం తీసుకోను

అయితే నన్ను కూడా మానేయమంటారా

మీరెందుకు మానటం

ప్రక్కన మీరేం తినకుండా-

మరేం ఫరవాలేదు మీ దారి మీదే

కాస్త బాధనిపించింది ట్రైన్ దిగి వెళ్ళి టిఫిన్ చేసి ఫ్రూట్స్ తీసుకొచ్చాను ఆమె కోసం ఒక ఆపిల్ ఓ నాలుగు అరటి పండ్లు పట్టుకొచ్చాను -

తీసుకోండి

వద్దన్నాను కదండి

టిఫిన్ వద్దన్నారు ఇవి ఫ్రూట్స్

ఎంతకీ తీసుకోక పోయేసరికి ప్లీజ్ ఏమనుకోనంటే ఒక విషయం అడుగుతాను ఎందుకంత బాధగా వున్నారు

ఏం లేదండీ బానే వున్నాను

చూస్తున్న నా కళ్ళు చెప్తున్న మీ ముఖం అబద్ధం ఆడుతున్నాయంటారా

మీరు సైకాలజీ చదివారా

లేదు ఎకనామిక్స్ అయితే మనుషుల్ని చదవగలను


------ ఆమె మౌనంగా వుండి పోయింది

బెంగాలీ వాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు గలగలా నవ్వుకుంటున్నారు

మీది లోవర్ బెర్తా అడిగింది

అవుననుకోండి మరేం ఫరవాలేదు మీరిక్కడే వుండండి నేను పై బెర్త్ మీదికి వెడతాను

థాంక్స్ నేనడక్కుండానే హెల్ప్ చేస్తున్నారు



"ఇందులో పెద్ద హెల్ప్ ఏముందండి".

వాచీ చూసుకున్నాను.... తొమ్మిది దాటుతోంది. నేను వీక్లీ తీసుకుని అప్పర్ బెర్త్ మీదకి వెళ్ళిపోయాను.

సగం రాత్రి వరకూ నిద్రే పట్టలేదు..... ఎప్పుడో నిద్రపట్టేసింది.

మెలుకువ వచ్చే సరికి రైలు కాజీపేట స్టేషను దాటేసింది.

క్రింద బెర్త్ మీదకు చూశాను.

ఆమె లేదు–

ఆమె సూట్‌కేస్ లేదు–

కాజీపేటలో దిగిపోయినట్టుంది. హైదరాబాద్ అనుకున్నాను. కనీసం చెప్పన్నైనా చెప్పలేదు. ఏం బాధలో వుందో ఏమో పాపం.

అయినా ఎందుకో నాకు ఆమె మీద ఒక పవిత్రమైన భావం ఏర్పడింది ఏదో తెలియని అభిమానం ఎదలో తుల్లొంచి


పెళ్ళయిన రెండేళ్ళకే ఆత్మహత్య చేసుకుని ఈ లోకం వదిలేసిన అక్క గుర్తొచ్చింది

ఖాళీగా వున్న క్రింది బెర్త్ పైన టవల్ కనిపించింది

ఆమె మరచిపోయినట్టుంది – తీశాను

టవల్‌లో డైరీ డైరీ పైన సౌమ్య బి ఎ లోపల

# ఇ·వేమన·పద్యాలు




దొంగతనము రంకు దొరసియుండు జగతి
రంకులాడికైన శంకబుట్టు
ఎంతవారినైన కంతుడు బాధించు
విశ్వదాభిరామ వినురవేమ

చూశాను

-ఆమెకు పెళ్ళయి ఎనిమిది మాసాలవుతోంది కట్నం కోసమే వాళ్ళు ఆ పెళ్ళికి యస్ అన్నారు భర్తకు నోరులేదు తల్లి ఎంత చెబితే అంత అంతేకాదు త్రాగుబోతు బయటసుఖాలను కొనుక్కుంటున్నాడని తెలిసింది తనకి ఎల్లలు కలగకుండా బయపెట్టి బలవంతంగా ఆపరేషన్ చేయించేసింది అత్త ఆ విషయం లోకం దృష్టిలో పడకుండా దాచి కొడుక్కి మళ్ళీ కట్నం కోసం పెళ్ళి సన్నాహాలు ప్రారంభించింది మరో ఆడదాని జీవితం తన జీవితంలా నాశనం కాకూడదని పెళ్ళి వారికి

## శ్రీమతి సౌమ్య

ఉత్తరం వ్రాసినట్లు తెలియడంతో తనని కిరసనాయిలు పోసి అంటించేయటానికి ప్రయత్నం కూడా చేసింది

జనవరి పదికి ఓ వారం ముందునుంచీ ఏం వ్రాసివుందో లేదు ఆ డైరీలో -

డైరీ అటూ ఇటూ త్రిప్పి చూశాను అందులో సౌమ్య భర్త వాళ్ళ అమ్మ సౌమ్యను చంపడానికి చేస్తున్న ప్రయత్నాలు పెళ్ళి సంబంధాల వివరాలూ వున్నాయి మరో ఉత్తరంలో తను ఊర్లో లేని సమయంలో సౌమ్యను చంపి ఓ ప్రమాద సంఘటనగా తీర్చి దిద్దమని వ్రాసిన ఉత్తరం సౌమ్య ఫొటో చూపించినట్లు అమ్మితే కొనడానికి బొంబాయిలో ఓ వ్యక్తి రడీగా వున్నాడని పదివేల దాకా ఇవ్వచ్చునని వ్రాసిన ఇంకో ఉత్తరం

-డైరీ ద్వారా ఉత్తరాల ద్వారా పరిస్థితి అర్థమైంది

★ ★ ★ ★ ★

సికింద్రాబాదు స్టేషను

పేపర్ చూడగానే షాకింగ్ న్యూస్

అత్తను చంపిన కోడలు హెడ్డింగ్ క్రింద ఫొటో

ఫొటోను సులభంగా గుర్తుపట్టడానికి కారణం ముందు రోజునే సౌమ్యను చూడటం

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని ఆమె కనిపించటం లేదని న్యూస్ స్పష్టం చేసింది

సౌమ్య హత్య చేసే వుంటుంది నాకూ అనిపించింది

అయినా తప్పేం కనిపించలేదు నాకు అయితే చట్టం దృష్టిలో ఆమె నేరస్థురాలే ఆమె ధైర్యం చేసి అత్తగారి ఆగడాలకు ఈ రకంగా చరమగీతం పాడింది మరెందరో అటువంటి అత్తలు బయపడేలా చేసింది

అత్తగారి అక్రమాలు భర్త దుర్మార్గం చట్టం దృష్టికి తేవడానికి తగిన సాక్ష్యాలు ఆధారాలు అన్నింటినీ మించి ఆలోచన అవకాశం ఆమెకు లేకపోవచ్చు ఉన్నవి చాలవనే బయం కావచ్చు పలుకుబడి డబ్బు లతో తనకు న్యాయం జరగదేమోనన్న సంశయం అయివుండచ్చు.

తనతో పెళ్ళినాడు ప్రమాణాలు చేసిన భర్తే తనని అమ్మి సొమ్ము చేసుకునే పథకాలు వేస్తున్నప్పుడు ఎక్కడుంది రక్షణ?

ఆ రక్షణ లేక ధైర్యం లేకనే అక్క స్వప్న ఆత్మహత్య చేసుకుంది

సౌమ్య మరో స్వప్న కాలేదు అదే నాకు సంతోషం కలిగించింది

పరిస్థితుల్ని చక్కబరచుకోవాలంటే ధైర్యం కావాలి

అయితే సౌమ్య దోషి-

పైగా ఆమెను కాపాడ గలిగే సాక్ష్యాలు - డైరీ ఉత్తరాలు షాటిని మర్చిపోయింది

ఆమె కాజీపేటలో నే వుండి వుండాలి

ఎలాగైనా సరే అడ్వకేట్ ఫ్రండ్ బలరామ్‌తో ఈ ఆధారాలతో ఆమెను ఈ కేసునుంచి తప్పించి నిర్దోషిత్వాన్ని రుజువు చేయాలి ఖచ్చిత మైన నిర్ణయం తీసుకున్నాను

ఎందరో అత్తలకు సౌమ్య జీవితం గుణపాఠం కావాలి-

ధైర్యంతో ప్రవర్తించిన సౌమ్యకు మనశ్శాంతిని కలగజేయాలని టాక్సీ మీద కాజీపేట బయలు దేరాను స్టేషన్‌కు రిసీవ్ చేసుకోవడానికి వచ్చిన బలరామ్ తోనే □